స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర- జీకే వీధి :జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రింతాడ పంచాయతీ లో అన్ని గ్రామాల్లో సంక్రాంతి వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే రింతాడ ఏబులం గ్రామంలో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిని పంచాయతీ కార్యదర్శియు అరుణ్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు సంక్రాంతి వరకు జరుగుతాయిన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే మండలంలో జీకే వీధి, మొండిగడ్డ వంచుల, దేవరపల్లి, లక్కవరపుపేట పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి సత్తిబాబు, గ్రామస్తులు, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఒకవరం

టిడిపి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యవతి

విశాలాంధ్ర -చింతపల్లి :వితంతువులు, వ ృద్ధులు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం వరమనే టిడిపి నాయకురాలు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సంబారి సత్యవతి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా ప్రతినెల అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న పెన్షన్ ను నూతన సంవత్సరానికి ఒక రోజు ముందే సచివాలయ సిబ్బందితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు బుధవారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుపెన్నడు ఏ ప్రభుత్వము అందించని విధంగా కూటమి ప్రభుత్వం పెన్షన్ దారులకు ప్రతి నెల నాలుగు వేల రూపాయల చొప్పున పెన్షన్ అందించడం అదృష్టమన్నారు. ఒకటవ తేదీకి ఒకరోజు ముందే పెన్షన్ సొమ్మును వివిధ శాఖల ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే అందిస్తుండడం కూటమి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వంలో 250 రూపాయలు చొప్పున పెంచుకుంటూ పోయిన మూడు వేల రూపాయల పెన్షన్ కు మరో వెయ్యి రూపాయలు జోడించే ప్రతి నెల 4 వేల రూపాయల చొప్పున లబ్ధిదారులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఇదే క్రమంలో సికిల్ సెల్ ఎనీమియా, డయాలసిస్ రోగులకు పదివేల రూపాయలు చొప్పున, దీరకాలిక రోగులకు 15 వేల రూపాయలు చొప్పున ప్రతి నెల అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం అని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఇటువంటి బృహత్తర పథకాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

మద్యంసేవించిడ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పదు

విశాలాంధ్ర-జి.మాడుగుల: ప్రయాణికుల భద్రతతో పాటు రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో జి.మాడుగుల పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఆటో, జీప్ డ్రైవర్లతో కీలక సమావేశం నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్ మాట్లాడుతూ, వాహనాల్లో ప్రయాణికులను అధికంగా ఎక్కించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మైనర్ల చేత వాహనాలు నడిపించడం, ప్రతి వాహనానికితప్పనిసరి పత్రాలు ఉండాలని. లేకుండా వాహనాలు నడపడం వంటి అక్రమాలను ఇకపై ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. జి.మాడుగులతో పాటు మద్దిగరువు సంతల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో డ్రైవర్లు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. గంజాయి రవాణా లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని డ్రైవర్లను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ, ఎస్సై హెచ్చరించారు. రోడ్డు భద్రతకు విఘాతం కలిగించే చర్యలపై పోలీసులు ఇకపై ఉక్కుపాదం మోపనున్నారు.

గిరిజనేతర ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ నాయకులు అమర్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు:గిరిజనేతరులైన భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా సమితి సభ్యులు అమర్ అన్నారు. జిల్లాలోని ముంచింగిపుట్ మండలం సర్వే నెంబర్ 15 లో వైశ్యరాజు మధు సుధనరరావు అనే వ్యక్తి ప్రభుత్వ భూమిని కబ్జా చేశారన్నారు. ఈ విషయంపై స్థానిక మండల తహసిల్దార్ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వభూమి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్నప్పటికీ ఆ చట్టం నీరుకారుతుందని ఆయన అన్నారు. గిరిజనేతరులు ప్రభుత్వ భూమి ని ఆక్రమిస్తే ఆ యొక్క ఆక్రమదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమండ్ చేసారు. ఈ విషయం పై మండల అధికారులు చొరవ తీసుకోకుంటే జిల్లా కలెక్టర్ తీసుకువెళ్తామని హెచ్చరించారు.

ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్ స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర -జీకే వీధి:జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు గూడెం కొత్త వీధి పి. హెచ్.సి రింతాడ సబ్ సెంటర్, పరిధిలో గల జి టి డబ్ల్యూ గర్ల్స్ హాస్టల్ లో, డాక్టర్ శివరామ్ ఆధ్వర్యంలో ,సికెల్ సెల్ స్పెషల్ డ్రైవ్, నిర్వహించారు .71 మంది విద్యార్థులకు పరీక్షలు చేయడం చెయ్యగా ఇద్దరికీ కెరీర్ గా, గుర్తించి వారికి మరల మెరుగైన పరీక్షలు కొరకు పాడేరు వెళ్లాలని చెప్పడం జరిగింది. హాస్టల్ లో, కిచెన్, వాష్ రూమ్స్, క్లాస్ రూమ్స్, తనిఖీ చేసి, వంట శాలలో నీరు నిల్వ లేకుండా, ఎటువంటి చెత్త లేకుండా చూడాలనీ ,వంట పాత్రలు ఎప్పటికీ అప్పుడూ శుభ్రం చేసుకోవాలన్నారు .వాష్ రూమ్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు వేడిచేసిన నీరు ఇవ్వాలని వైద్యులు సూచించారు. హాస్టల్ చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా అదేవిధంగా చూసుకోవాలన్నారు.ఇలా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, గజ్జి, మొదలగు వ్యాధులు ప్రబలకుండా ఉంటుందిని వారన్నారు.ప్రతి గురువారం ఐరన్ మాత్రలు విద్యార్థులు అందరూ మింగాలి,దాని వలన రక్త హీనత రాకుండా ఉంటుంది.ముఖ్యంగా అందరూ విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య విద్య బోధించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి వీధి సిహెచ్వైద్యాధికారి , డాక్టర్ శివరామ్, ఎర్రయమ్మగ నిర్మల , హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ప్రధాన ఉపాధ్యాయురాలు సుమిత్ర , వార్డెన్ గంగా భవాని, హాస్టల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : పియర్ టి యు నూతన క్యాలెండర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి 2 గెన్ను చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాపి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు చిన్నబాబు మాట్లాడుతూ2026 సంవత్సరంలో నైనా ఉపాధ్యాయుల పని భారం తగ్గించాలని కోరారు. ఉపాధ్యాయుల బకాయి ఐ ఆర్ ఎ, డి ఎ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, మండల కార్యదర్శి పోలన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : పేదలకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి. సుబ్బారావు, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి అన్నారు. మండల కేంద్రంతో పాటు పోతంగి పంచాయితీ కేంద్రంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వితంతువులకు, వృద్ధులకు 4వేల రూపాయలు, వికలాంగులకు 6000 పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోతంగి పంచాయితీ అధ్యక్షుడు భీమరాజు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-జి.మాడుగుల: సైబర్ నేరాలపై యువతకు అవగాహన కల్పించే లక్ష్యంతో జి.మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై సాయిరాం పడాల్, సైబర్ క్రైం సీఐ వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, లింక్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, ఓటీపీ షేరింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని సూచించారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, విద్యార్థులకు తెలియజేశారు. డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన పొందారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఏఎస్‌పి నవజ్యోతి మిశ్రా

విశాలాంధ్ర-చింతపల్లి :విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి, తద్వారా దేశ భవిష్యత్తు మంచిగా రూపు దిద్దుకునేందుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులని ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా అన్నారు. పి ఆర్ టి యు 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ లను పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బుధవారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులే మంచి సమాజ నిర్మాణంలో మార్గదర్శకులు అన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక ఉపాధ్యాయుని వద్ద విద్యను అభ్యసించిన వారే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పిఆర్టి అధ్యక్షులు యు వి గిరి మాట్లాడుతూ ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ మరియు ఇతర వసతి గృహాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఇతర అంశాలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతినిత్యం ప్రజారక్షణలో ఉండే పోలీసు వ్యవస్థను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఈసందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కె మత్యలింగం, జిల్లా కార్యదర్శి కే సత్తిబాబు, సీనియర్ ఉపాధ్యాయులు ఎం అప్పారావు, వసుపరి సామ్యూల్, కదుళ్ళ రిజారాణి, కృష్ణ కుమారి, మంగ కుమారి, నగేష్ కుమార్, దామోదర్, గిరిజన సంక్షేమ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- జీకే వీధి: గూడెం కొత్తవీధి మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో విశాలాంధ్ర 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ను గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఎస్ఐ సురేష్ , సీలేరు ఎస్సై యాసిన్ , తాసిల్దార్ హెచ్ అన్నజి రావు, ఎంపీడీవో రమణబాబు చేతుల మీదుగా విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారానికి విశాలాంధ్ర ఎంతగానో ప్రాచుర్యం పొందుతుందని ఆయన తెలిపారు.

సామూహిక వివాహాల దరఖాస్తు ఆవిష్కరణ

మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర -కొయ్యూరు :పేద మధ్యతరగతి వారి వివాహాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్టు, వికాస తరంగిణి ముందుకు రావడం అభినందనీయమని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సామూహిక వివాహాల దరఖాస్తును గిడ్డి ఈశ్వరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాద్ మాట్లాడుతూ గత మే నెలలో చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో 108 జంటలకు కళ్యాణం చేయడం జరిగిందన్నారు. 2026 లో కూడా 216 జంటలకు కళ్యాణం చేసేందుకు సంకల్పించడం జరిగిందన్నారు. వివాహాలు దరఖాస్తులుజనవరి30తేదీలోపు అందజేయాలన్నారు. వివాహాలు చేసుకునే నూతన జంటలకు తాళిబొట్టులు మట్టెలు బాసికాలు పెళ్లి పీటలు తోపాటు బంధువులకు కూడా 20 మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాస్త్రీయబద్ధంగా ఒకటి కావాలని ఆశించే కొత్త జంటలకు ఓ మంచి వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వివాహాలు 2026 మార్చి నెలలో జరుగుతాయన్నారు. వివాహాల దరఖాస్తు ఆవిష్కరణ కార్యక్రమంలో దానధర్మా ట్రస్ట్ సభ్యులు ఎన్ శ్రీను. పి పి రాజు. కొయ్యూరు పి ఎస్ సి ఎస్ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు టిడిపి ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి తదితరులు పాల్గొన్నారు

పోలీస్ స్టేషను సందర్శించిన ఏఎస్పి నవజ్యోతి మిశ్రా

విశాలాంధ్ర- జీకే వీధి :మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా సందర్శించడం జరిగిందని గూడెం కొత్త వీధి సీఐ సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్పి నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు పోలీసులకు క్యాష్ బహుమతి అందజేశారు. మండలంలో పండగల పేరిట కోడిపందాలు, పేకాటలు ఆడిన వారిపై ఉక్కు పాదం మోపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ ఎస్ఐలను ఆయన సూచించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కే సురేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెదేపా రాష్ట్రకార్యదర్శి చేతులమీదుగా విలేకరుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -పాడేరు :ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం 2026 క్యాలెండర్ ఆ సంఘ అధ్యక్షులు మహేష్, కార్యదర్శి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేజర్ పంచాయతీ సూపర్ సర్పంచ్ కొట్టగుల్లి సుబ్బారావు చేతుల మీదుగా జూనియర్ కాలేజ్ మైదానంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం చేయడమే కాకుండా సేవా కార్యక్రమాలు చేస్తూ సంఘం నిబలోపేతం చేస్తున్నారన్నారు. మరింత సేవా కార్యక్రమాలు ఈ సంఘం ద్వారా చేసి అనేకమందికి ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడి రామనాయుడు, నానాజీ, శివకుమార్, శంకర్, మహేష్, నాని,సంఘ సభ్యులు లక్ష్మేశ్వరావు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ సింహాచలం

విశాలాంధ్ర -చింతపల్లి :ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గ్యాస్ కనెక్షన్లను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ సింహాచలం అన్నారు. గ్యాస్ గోదాము సూపరిండెండెంట్ రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన 20 మంది లబ్ధిదారులకు కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలసి గ్యాస్ కనెక్షన్ లను పంపిణీ చేశారు ఈ సందతరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గిరిజన కార్పొరేషన్ నుంచి నూతనంగా 20 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరిగిందన్నారు. వీటిలో గ్యాస్ సిలిండర్ తో పాటు స్టవ్, రెగ్యులేటర్ లను అందించారు. అనంతరం కూటమి పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న వంట గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పెదిరెడ్ల బేతాళుడు, కిముడు కృష్ణమూర్తి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కదుళ్ళ శ్రీనివాసరావు, టిడిపి చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, లక్కోజు నాగభూషణం, జనసేన పార్టీ నాయకులు ఉల్లి సీతారాం, సుర్ల వీరేంద్ర కుమార్, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కొండంతఅండ

విశాలాంధ్ర - కొయ్యూరు : పేదలను సమాజంలో అత్యంత గౌరవంగా చూడాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులకు వికలాంగులకు వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అందించే సామాజిక పెన్షన్ ఆర్థిక భరోసాతో పాటు అండగా నిలవాలని సదుద్యశంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను నాలుగు వేలుకు పెంచారని పాడేరు ఏఎంసీ చైర్మన్ మచ్చల మందపల్లి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వారికి కొండంత అండగా నిలుస్తున్నాయని తెలిపారు నూతన సంవత్సరం కానుకగా ఒక్కరోజు ముందుగా డిసెంబర్ 31 బుధవారం ప్రభుత్వం పెన్షన్ దారులకు పింఛన్ సొమ్మును అందజేసిందన్నారు. కొయ్యూరు మండలంలో కొండ గోకిరి పంచాయతీ కొత్త పాడి లో లబ్ధిదారులకు పెన్షన్ సొమ్మును అందించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు పాలనలో ప్రభుత్వం తీసుకు రావలసిన మార్పులు ప్రస్తుతం చేపడుతున్న సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తారనేందుకు ఈ ఫెన్షన్ విధానం అత్యధికంగా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఇవ్వడమే ఇందుకు సాక్ష్యం అన్నారు ఆర్థికంగా చితికిపోయిన వారికి ఒంటరి మహిళలకు వృద్ధులు వికలాంగులు దీర కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ పెన్షన్ సొమ్ము ఎంతో భరోసాగా నిలుస్తుందన్నారు వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు కానీ కుటుంబ నిర్వహణకు ఈ పెన్షన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు పెన్షన్ సొమ్ముతోనే వృద్ధులు వికలాంగులు రోజులపాటు జీవితాన్ని గడుపుతున్నారు అన్న విషయాన్ని ప్రజలు గుర్తు చేశారు. అలాగే రత్నంపేట పంచాయతీలో అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు అరిమెల రాజు పెన్షన్ దారులకు పెన్షన్ సొమ్మును అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాట్టిక భూపతి రాజు సచివాలయ మహిళా కానిస్టేబుల్ భవాని తదితరులు పాల్గొన్నారు

చట్టాన్ని అతిక్రమించే చర్యాలకు దూరంగా ఉండాలి

ఎస్ ఐ సురేష్

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : చట్టాన్ని అతిక్రమించే చర్యలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఎస్సై సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని బుధవారంయువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్బరగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సంబరాలు ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని చెప్పారు. మత్తు పదార్థాల వినియోగం, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. చెడు కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై తప్పనిసరిగా యాక్షన్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యు. టీ. యఫ్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -వి. ఆర్. పురం.:అల్లూరి సీతారామరాజు జిల్లా (పోలవరం) ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు మార్గదర్శియైన యూటీయఫ్ 2026 డైరీని యూ. టీ. యఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు చేతుల మీదుగా ఏ. హెచ్. ఎస్ సున్నంవారిగూడెంలో ఆవిష్కరణ చేశారు. అనంతరం జే. బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి యూ. టీ. యఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిస్కారం కావాలంటే ప్రతి ఉద్యోగి చేతిలో యూటీ యఫ్ డైరీ ఉండాలనీ, ఉద్యోగుల దైనందిన సమస్యల పరిస్కారానికి డైరీ ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు. యూ. టీ. యఫ్ డైరీ లో సమాజానికి ఉపయోగపడే అతి ముఖ్యమైన సమాచారం పొందుపర్చడం జరిగిందనీ, అందుకు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్. సుబ్బారావు, ఎం. భీష్మా రావు, సి. హెచ్. అప్పారావు, కె. సోమరాజు, ఎస్. వీర్రాజు, టీ. సత్తిబాబు, కె. నాగార్జున్, ఎస్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ జేఈవిజయ్‌కుమార్‌కు ఘనవీడ్కోలు

పాడేరులో నిర్వహించిన సన్మాన కార్యక్రమం

మారుమూల గ్రామాలకు తాగునీటి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర -జి.మాడుగుల: మండలంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్) జూనియర్ ఇంజనీర్‌గా దీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న విజయ్‌కుమార్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాడేరులో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జి.మాడుగుల ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వక్తలు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతమైన జి.మాడుగుల మండలంలోని అత్యంత మారుమూల, కొండ ప్రాంత గ్రామాలకు తాగునీటి సదుపాయాలు కల్పించడంలో విజయ్‌కుమార్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రహదారులు లేని దట్టమైన అటవీ ప్రాంతాలకు కూడా కాలినడకన వెళ్లి నీటి పథకాల పనులను పర్యవేక్షించిన ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించారని తెలిపారు. తన సేవా కాలంలో అనేక తాగునీటి పథకాలు, కుళాయిల ఏర్పాటుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న అధికారిగా విజయ్‌కుమార్ నిలిచారని అన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో నీటి కొరతను తగ్గించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ, తన సేవా ప్రయాణంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జి.మాడుగుల మండలంలో పని చేయడం తన జీవితంలో అత్యంత విలువైన అనుభవమని, ప్రజలకు సేవ చేయడం ద్వారా తాను అపారమైన సంతృప్తి పొందానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు, జి.మాడుగుల ప్రాంత ప్రజాప్రతినిధులు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు, ఉద్యోగులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల పెన్నిధి ఎన్టీఆర్ భరోసా

విశాలాంధ్ర- జీకే వీధి :మండలంలోని సంకాడ పంచాయతీ పరిధి పెద్ద జడమూరు, నిమ్మలపాలెం, వాసువాడ, సంకాడ ,కొత్తూరు గ్రామాలలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీలో కూటమి నాయకుల పాల్గొన్నారు. గత రెండు నెలలు సెప్టెంబర్, అక్టోబర్ టెక్నికల్ ఇష్యూ వల్ల ఆగిన 20 మంది పెన్షన్ దారులకు ఆ రెండు నెలలు కలిపి 12000/- ఇవ్వటం జరిగిందిని వారన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామాకమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, యూనిట్ ఇంచార్జి మామిడి చంటిబాబు, తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ మొట్టడం లక్ష్మణరావు తదితరులు పాల్గున్నారు.

అయ్యా కలెక్టర్‌గారు మాసమస్యలు పరిష్కరించరూ

విశాలాంధ్ర -దేవీపట్నం :పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం దేవీ పట్నం మండలం పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు.ఏపీ ఆదివాసీ జేఏసీ ఆదివాసీ దేవీపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సాగిన ఆదివాసీ సత్యగ్రహ యాత్రలో ఏపీ ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రసార పోడియం శ్రీనుబాబు,మడకం బంగారు బాబు,మద్దేటి అంజిరెడ్డి,ఎస్.ప్రసాద్ లతో కలసి పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన హామీ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలని,2025 మెగా డీఎస్సీలో రాజ్యాంగ విరుద్ధంగా నియమించిన నాన్ ట్రైబల్స్ టీచర్స్ ను మైదాన ప్రాంతాలకు పంపించాలని,ఆ పోస్టుల్లో స్థానిక ఆదివాసీ పట్టాభద్రులతో భర్తీ చేయాలని,షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన సౌలభ్యం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరం షెడ్యూల్డ్ ప్రాంతాన్ని చేర్చి జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.పై మూడు ప్రధాన డిమాండ్లతో నవంబర్ 9 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో చేపట్టిన ఆదివాసీ సత్యగ్రహ యాత్ర పోలవరం ప్రాంతాలలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయబద్ధంగా శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించి సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చామన్నారు.దేవీపట్నం మండలంలోని డి.రావిలంక,పరగసాని పాడు,బోడిగూడెం,గుబ్బలం పాలెం,చిన్నరమణయ్యపేట,కోయలవీరవరం,నేలకోట, గొందూరు,నాగళ్ళపల్లి,సీతారం,మూలపాడు,దండంగి, గంగంపాలెం,మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీ,చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూలమెట్ట,మెట్ట వీధి, పెనికిలపాడు పునరావస కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్లు,త్రాగునీరు,ఎంపీపీ పాఠశాల సందు మరమ్మత్తులు చేయాలని,పోతవరం గ్రామం మెయిన్ రోడ్ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు తారు రోడ్డు మొదలైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.2021 సం,,రంలో పునరావాస కాలనీలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు.అక్కడి శుద్ధ శుద్ధ నీటిని తాగలేక ఐదారు కిలోమీటర్లు ప్రయాణించి 25 రూపాయలు చెల్లించి మంచినీళ్ల కొని తెచ్చుకుంటున్నారని అన్నారు.సత్యసాయి వాటర్ ట్యాంక్లు నిర్మించి మంచినీటిని అందించాలన్నారు.అన్ని సదుపాయాలు కల్పిస్తామని ప్రభుత్వం నమ్మించి ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలించి ఆదివాసీలను తీవ్ర మానసిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.భూమికి భూమి ఇస్తామని భ్రమలు పెట్టి ఇచ్చిన భూమికి పట్టాలి ఇవ్వలేదని,ఇచ్చిన పట్టాలకు భూములు చూపించలేదని ప్రతి నిర్వాసిత కాలనీలో ఈ సమస్య ఉందన్నారు.అలాగే తరలించిన గ్రామాల్లో బతుకుతెరువు లేక 30 నుండి 50 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి రోజువారి పనులకు సీతానగరం,రాజమండ్రి, కడియం వంటి మైదాన ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికిలపాడు గ్రామానికి గుర్ర గేదెలు,పులులు వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్తే ఈ గ్రామం నేషనల్ పార్కులోకి వస్తుందని మళ్లీ ఖాళీ చేయాలని నిర్వాసితులు ఏపీ ఆదివాసీ జేఏసీ బృందం దృష్టికి తీసుకొచ్చారని మీడియా వారికి తెలియజేచేయటం జరిగింది.పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా తెలియజేస్తున్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికే సంఘంలో పదవులా...?ఇదెక్కడి న్యాయం...!

ఆదివాసీ సేనా చుంచు రాజు

విశాలాంధ్ర -పాడేరు:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లో 8 సంవత్సరాలు సెంట్రల్ డ్రగ్ స్టోర్ లో ఇంచార్జి ఫార్మసీ ఆఫీసర్ గా పనిచేసిన ఎస్.సంజీవరాజు అనేక అక్రమాలకు పాల్పడిన విషయం పై జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ వారికి ఫిర్యాదు చేశామని దాని మీద అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన కు సంఘంలో పదవులు ఎలా కట్ట బెడుతారని ఆదివాసీ సేనా నాయకులు చుంచు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మీడియాకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజీవ్ రాజు పై సంఘం పెద్దలు క్షుణం గా పరిశీలన చేయ కుండానే సంఘం లో చోటు కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్న సంజీవ్ రాజు కు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తుంది. సమాజం కోసం అండగా ఉండే సంఘాలలో స్థానం కల్పించడం సరికాదనీ పెద్దలు గమనించగలరని ఆ ప్రకటనద్వారా కోరుతున్నానని తెలిపారు. అతని మీద నేను చేసినా పిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ విచారణకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి అప్పగించగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ద్వారా విచారణ కొనసాగుతున్నా తరుణంలో సంఘంలో స్థానం కోసం పాకులాడుతూ నా పై అవినీతి ఆరోపణలు సరైనది కాదనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి క్లీన్ చిట్ ఇచ్చారని చెప్పుకొంటు తిరుగుతున్నట్లు సమాచారం , ఇది సంఘ ప్రతినిధులు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మ కూడదని సంఘంలో అటువంటి వారికి స్థానం కల్పిస్తే సంఘ పరువు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలు సమాజ శ్రేయస్సు కోసం బాధ్యత గా ఉండాలని అలాంటి సంఘం లో అవినీతి పరులకు స్థానం కల్పించటం మంచిది కాదనీ ఆ

కూటమి నాయకులను, ప్రభుత్వాన్ని విస్మరించడం అధికారులకు తగునా

టిడిపి యూనిట్ ఇంచార్జ్ సుదర్శన్

విశాలాంధ్ర – చింతపల్లి :- ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం క్రింద కొమ్మంగి పంచాయతీ కిక్కిసల బంధ గ్రామానికి మూడు కోట్ల రూపాయల తో మంజూరైన రహదారిని కూటమి పార్టీలకు చెందిన నాయకులను ఆహ్వానించ కుండా శంకుస్థాపన చేయడం అధికారులు, వైసీపీ ప్రజా ప్రతినిధులకు తగునా అని తెలుగుదేశం పార్టీకి చెందిన యూనిట్ ఇంచార్జ్ పోటుకూరి సుదర్శన్, కొమ్మంగి పంచాయతీ గ్రామ అధ్యక్షుడు వంతల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చల్లంగి సురేష్ లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ మండలం లోని కొమ్మంగి పంచాయితీ కిక్కసలబంధం గ్రామంలో పీఎం జన్మన్ పథకంలో భాగంగా సుమారు మూడు కోట్ల రూపాయలతో మంజూరైన రహదారి శంకుస్థాపనను అధికారులు కూటమి నాయకులను ఆహ్వానించకుండా వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో మాత్రమే నిర్వహించడం కూటమి పార్టీలకు చెందిన నాయకులను విస్మరించడమే గాక ప్రభుత్వాన్ని సైతం పక్కదోవ పట్టించడమేనని అన్నారు. కనీసం కూటమి నాయకులు ఉన్నారన్న విషయాన్ని కూడా తెలియకుండ అధికారులు, కాంట్రాక్టులు, వైసిపి ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, ఇటువంటి అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మంగి పంచాయతీ గ్రామ కార్యదర్శులు వంతల రాము, కొర్ర రాజు, కొర్ర కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పర్యాటకులకు పోలీస్ వారివిజ్ఞప్తి

అరకు సర్కిల్ సిఐ శ్రీ ఎల్ హిమగిరి

విశాలాంధ్ర – అరకు :నూతన సంవత్సరం (2026) సందర్భంగా ఈ రోజు రాత్రి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునే ప్రజలు మరియు పర్యాటకులు శాంతి భద్రతలు కాపాడుతూ, చట్టాలను గౌరవిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని అరకు సీఐ ప్రజలకు సూచించారుఈ సందర్భంగా సీఐ ప్రజలకు కింది సూచనలు మరియు హెచ్చరికలు జారీ చేశారు:1. న్యూ ఇయర్ వేడుకలు రోడ్ల పై, కూడళ్ల యందు మరియు పబ్లిక్ ప్రదేశాలలోలి నిర్వహించరాదు2. మద్యం సేవించి వాహనాలు నడపరాదు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.3. అతివేగంగా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్లు తీసి మోటార్ సైకిల్ నడపడం పూర్తిగా నిషేధం. అటువంటి వారిపై తప్పనిసరిగా కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది.4. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా లిహెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లిసీట్ బెల్ట్ ధరించాలి.5. ఈరోజు రాత్రి అరకు సర్కిల్ పరిధి అరకు వేలి డుంబ్రిగూడ మరియు అనంతగిరి మండల పలు ప్రాంతాలలో పోలీసులు వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుంది.6. లిబహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై అసభ్య ప్రవర్తన, గొడవలు,శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు చేయరాదు.7. అనుమతి లేకుండా డీజేలు, శబ్ద కాలుష్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించరాదు.8. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.9. పిల్లలు మరియు యువతలి రాత్రి వేళల్లో జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.10. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో లిడయల్ 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.న్యూ ఇయర్ వేడుకలను ఆనందంగా, సురక్షితంగా జరుపుకుంటూ పోలీసు శాఖకు సహకరించాలని సీఐ ప్రజలను కోరారుశాంతి భద్రతల పరిరక్షణ కోసం అరకు సర్కిల్ పరిధిలో పోలీసు బందోబస్తు మరియు ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడుతున్నాయని సిఐ హిమగిరి తెలిపారు

విలేకరుల క్యాలెండర్ ఆవిష్కరణ

సేవా కార్యక్రమాల్లో ముందంజు

విశాలాంధ్ర -పాడేరు :మానవసేవే మాధవసేవ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అతి తక్కువ కాలంలో ప్రజల మన్ననలను పొందుతూ ముందుకు దూసుకుపోతున్న ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం 2026 సంవత్సరం క్యాలెండర్ ను పాడేరు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి,యువ నాయకులు దన్నెటి పాలసీ సురేష్ కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ ను ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మహేష్, కార్యదర్శి కృష్ణారావు, కోశాధికారి, రాము, సంఘ సభ్యులు లక్ష్మీశ్వరరావు, శ్రావణ్,లతో కలిసి దుస్సాల్వాతో సురేష్ కుమార్ ను సన్మానించారు. అనంతరం సురేష్ కుమార్ మాట్లాడుతూ సంఘం స్థాపించినప్పటి నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి సహాయంగా నిలుస్తున్నారని, విలేఖరి వృత్తిలో ఉంటూ ప్రజా సమస్యలు వెలికి తీసి ఆ సమస్యలు పరిష్కారమాయే విధంగా ఒక విలేఖరి మాత్రమే చెయ్యగలరని అన్నారు. ఈ యొక్క సంఘం ద్వారా రక్తదాన శిబిరాలు, శివరాత్రి కార్యక్రమాల్లో అన్న సమర్పణ, వృద్ధులకు చీరలు పంపిణీ, ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్ పళ్ళు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విలేఖరుల వృత్తిలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం చేయడమే కాకుండా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప మనసు గలవారని కొనియాడారు. ఎన్నో సంఘాలు ఉన్నప్పటికీ ఆ సంఘాలు సంఘాలు గాని మిగిలిపోకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఏది ఏమైనా మరింత కార్యక్రమాలు ఈ ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ద్వారా సేసి సంఘన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. అలాగే జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పిసా కమిటీ కార్యదర్శి రాము, జిల్లా సమాచార పౌర సంబంధాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ప్రతీక కూటమి ప్రభుత్వం

ముందస్తు పెన్షన్ల పంపిణీతో పాటు లబ్ధిదారులతో న్యూ ఇయర్ వేడుకలు

రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర- అనంతగిరి:అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ పరిధిలోని రావివలస, ములియగూడ, పూలగూడ గ్రామాల్లో రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మాట్లాడుతూ కిడారి శ్రావణ్ కుమార్, స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ బాటను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వృద్ధులకు 4,000, వికలాంగులకు 6,000, ఒంటరి మహిళలకు 4,000, వితంతువులకు 4,000, చికిల్ సెల్ అనీమియా బాధితులకు 10,000, పెరాల్సిస్ వంటి కఠిన వ్యాధిగ్రస్తులకు 15,000 పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమాలు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి పునరుజ్జీవనం పొందిందని అన్నారు.భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధిఉద్యోగ అవకాశాలు విస్తృతంగా కల్పిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించగా, కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, జగన్ దేముడు, గంగులు రమేష్, గణేష్, నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, రవీంద్ర, గంగన్న, చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్,

రంపచోడవరం కేంద్రం గా పోలవరం జిల్లా ప్రారంభం

విశాలాంధ్ర – రంపచోడవరం:ఏజెన్సీలోని ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు అందించే విధంగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ప్రత్యేక జిల్లా ప్రజల శ్రేయస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా జిల్లా కలెక్టర్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ,రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, మైనార్టీ బోర్డ్ డైరెక్టర్ షేక్ సుభాని ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్, నూతన జాయింట్ కలెక్టర్ యూత్ ట్రైనింగ్ సెంటర్లోని సాంబర్ల లలో ముఖ్య అతిథులు ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి,రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీషదేవి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత జిల్లా కలెక్టర్ వారికి, జాయింట్ కలెక్టర్ వారికి ఆహ్వానించి వారి వారి చాంబర్లలలో రిబ్బన్ కట్ చేసి కూర్చోబెట్టడం జరిగింది. ఈ సందరరేగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో వెనుకబడిన ప్రాంతముగా రంపచోడవరం నియోజకవర్గం గుర్తించి 12 మండలాలకు సంబంధించిన ఈ ప్రాంత గిరిజన ప్రజలకు వివిధ రకాలైన సేవలు సకాలంలో అందించే విధంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వారు పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కేంద్రముగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం చింతూరు డివిజన్లలోని గిరిజనులు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు రావాలంటే సుమారు 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ప్రజలు రావాలంటే చాలా ఇబ్బందులు పడేవారిని ఇకనుండి రంపచోడవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ రకాలైన సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిరిజనులకు మెరుగైన సేవలందించే విధంగా ఈ ప్రత్యేక జిల్లా రాష్ట్ర ప్రభుత్వంఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం వై టి సి, పీఎంఆర్సి నుండి సేవలందించే విధంగా ఈ రెండు భవనాలను ప్రస్తుతం ఉపయోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ లోని మారుమూల గ్రామాల గిరిజనులకు వివిధ రకాలైన సేవలు అందించే విధంగా కొత్తగా ఏర్పాటైన గుర్తేడు మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ ప్రజా సంఘాలు, వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాలు పోరాట ఫలితమే రంపచోడవరం నూతన జిల్లా కలెక్టరేట్ ఏర్పడిందని ఆయన తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమానికి ఈ ప్రాంత గిరిజనులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటిజి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 1570 సెల్ టవర్లు మంజూరు చేయడం జరిగిందని జులై నెల కల్లా పూర్తి నెట్వర్క్ సేవలు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనుల బాధలు గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు లింక్ రోడ్లు, మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్పందించి పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు అందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో నీ ప్రజలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని ఆయన తెలిపారు. పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ఏర్పాటైన జిల్లాను ఈ ప్రాంత ప్రజలందరం కలిసి అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఈరోజు చరిత్రలో గుర్తుపెట్టుకునే రోజని ఆమె అన్నారు . ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట అయిన తర్వాత 2024లో రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెలపగా 2025 సంవత్సరంలోనే పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా ఏర్పాటు చేయడం ప్రపంచంలోనే ఇది గొప్ప చరిత్రని ఆమె అన్నారు. దేశంలోని ఒక నియోజకవర్గానికి ఒక జిల్లా ఏర్పాటు చేయడం ఇదే మొదటి సారి అని ఆమె అన్నారు. మన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారు రంపచోడవరం జిల్లా ఏర్పాటు కొరకు ఎంతగానో కృషి చేశారని అందుకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. నూతన జిల్లాకు పక్కా భవనాలు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. నూతన జిల్లా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు అందించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ఈ జిల్లా కేంద్రం నుండి విధులు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసులకు అభివృద్ధి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా కొత్త జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాలైన ప్రభుత్వ పథకాలు, వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు ఈ నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు నూతన జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఈ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజనులకు ఈ జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఏఎస్ఆర్ జిల్లాకు ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిపేందుకు చాలా ప్రయాసపడి వస్తున్నారని ఇకనుండి రంపచోడవరం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రకాలైన సమస్యలు తెలియపరుచుకునే విధంగా ఈ నూతన జిల్లా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. పోలవరం ముంపు బాధితుల ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఇకనుండి ఈ జిల్లా కేంద్రంలోని తెలియజేసుకోవచ్చని ఆమె అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు ఒక ప్లాన్ ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజనుల విన్నపాలను పూర్తిస్థాయిలో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అతికొద్ది పాటి సమయంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను పాటించి నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు రెండు నెలల్లో గెజిట్ పబ్లికేషన్ రావటం మరికొన్ని కొద్ది రోజుల్లోనే నూతన కొత్త జిల్లా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు.ఈ నూతన కొత్త జిల్లా ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ కలిసి నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, వంతల రాజేశ్వరి, గిరిజన సంఘ నాయకులు కంగల శ్రీనివాసరావు, వెదుళ్ళ లచ్చిరెడ్డి ఈ ప్రాంత గిరిజనులకు అభివృద్ధి చేయాలని, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సెటిల్ చేయాలని, మారుమూల గ్రామాలకు రోడ్లు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్లకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ లు మంజూరు చేయాలని ఈప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ ప్రాంతలో గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలని తెలియజేయడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసి ముందుగా కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించారు.నూతన జిల్లా ఏర్పాటు అయిన సందరరేగా ముఖ్య అతిథులకు సాల్వలు కప్పి బొకేలిచ్చి సన్మాన కార్యక్రమం వివిధ గిరిజన సంఘాలు ప్రతినిధులు చేయడం జరిగింది. అదేవిధంగా డిఎడ్ కళాశాల విద్యార్థులతో దింసా నృత్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్,జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి పండ.వెంకటలక్ష్మి, బేబీ అచ్యుత, సర్పంచ్ మంగ బొజ్జయ్య, మండల ఉపాధ్యక్షులు కే బాలకృష?, కూటమి నాయకులు పి శ్రీనివాసరావు, కే.లక్ష్మి, ఎంపీటీసీ వి.లక్ష్మి, సర్పంచ్ చేదల.దేవి ఏపీ ఓ జనరల్ డిఎన్వి రమణ, ఏ డి ఎం %ఴ% హెచ్ ఓ పి. సరిత, ఈ ఈ ఐ శ్రీనివాసరావు, తాసిల్దార్ పీ బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, ఏఓ. కే.లక్ష్మణ్, పీహెచ్ఓ దేవదానం, డిప్యూటీ తాసిల్దారులు స్వామి, శివ, రవీంద్ర, వివిధ వివిధ గిరిజన సంఘ నాయకులు, అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై. నిరంజనీదేవి,వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామ్మోహన్ విద్యాభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివి

ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్

విశాలాంధ్ర-సీతంపేట : గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న గున్ను రామ్మోహనరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ రామ్మోహనరావు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. నిరంతరం గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. సమయంతో సంబంధం లేకుండా నిరంతరం పనిచేసే వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. రిటైర్మెంట్ దగ్గర పడుతున్న సమయంలో కూడా ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. అతనిని ఉపాధ్యాయులంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకి దుస్సాలువతో సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, ఏటిడబ్ల్యువోలు ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంటిపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని కలెక్టర్ ప్రారంభం

విశాలాంధ్ర-సీతానగరం : అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు అందజేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని అంటిపేట గ్రామంలో వృద్ధులు, దివ్యాంగులకు, నిరాశ్రయులకు, మహిళలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.కలెక్టర్ స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేశారు.ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమన్నారు. జిల్లాలో లక్షా39వేల 291మంది అభయహస్తంవృద్ధులు, దివ్యాంగులకు, నిరాశ్రయులకు, చేనేత, కళాకారుల, మత్స్యకారుల తదితర పింఛన్లు అర్హులైన వారికి ఉదయంనుంచే పంపిణీచేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.?అనంతరం గ్రామంలో కాలువలు, రోడ్లను పరిశీలించారు. గ్రామ ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ అధికారి సుధారాణి, తహసీల్దార్ ప్రసన్న కుమార్, ఎంపిడిఓ ఎం.ఎల్.యన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వర్మ, వెలుగు ఏపిఎం భారతి, ఏఓ అవినాష్, ఆర్ డబ్ల్యు ఎస్ జెఈ పవన్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శశిభూషణ్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు భాస్కరరావు, నాగభూషణరావులు పాల్గొన్నారు.

వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఐటిడిఎ పీవో పవార్ స్వప్నిల్

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఆయన ఐటీడీఏ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా రక్త పరీక్షలు చేయించాలని అన్నారు. ఫ్రైడే - డ్రైడే క్యాంపును నిర్వహించాలని అన్నారు. ముస్తాబు కార్యక్రమం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తరగతి గదులు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో మొక్కలను పెంచాలని అన్నారు. విద్యార్థులకు మెనూ సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు. గడువు ముగిసిన పాల ప్యాకెట్లను గాని, ఇతర తిండి పదార్థాలు గానీ విద్యార్థులకు ఇవ్వకూడదని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వండిన భోజనం రుచికరంగా ఉండాలని, అదే విధంగా భోజనం వృధా చేయకూడదని అన్నారు. అన్ని పాఠశాలల్లో ఆర్వో ప్లాంటు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్‌లను క్లీనింగ్ చేయాలని సూచించారు. విద్యా ప్రగతి కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఎటిడబ్ల్యూవో మల్లికార్జునరావు, రాంబాబు, పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీని ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పలు గ్రామాల్లో బుదవారం పింఛన్ల పంపిణీను ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్,డిప్యూటీ ఎంపీడీఓలు కె.కుమార్‌వర్మ, ఎం శివ ప్రసాద్లు పర్యవేక్షణ చేశారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీలకు సంబంధించి 11 వేల 65 పింఛన్లు మంజూరు కాగా, దీనికి సంబంధించి 4కోట్ల 74లక్షల, 79వేల500 రూపాయలు మంజూరుకాగా 95శాతం మొదటి రోజు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని పంచాయతీల్లో సచివాలయసిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు ,నాయకులుపాల్గొని పెన్షన్లను పంపిణీ చేపట్టారని తెలిపారు. అంటిపేట గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా డి ఆర్ డి ఏ పిడి సుధారాణి పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారని తెలిపారు.

సీతానగరం : కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, 'సూపర్ సిక్స్' హామీలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు జరుగుతున్నాయని మండల బీజేపీ అధ్యక్షుడు బాలూయాదవ్ తెలిపారు. మండలంలోని బగ్గందొరవలస గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆదిలక్ష్మి గ్రామ రెవెన్యూ అధికారి దుర్గాప్రసాద్‌లతో పాటు కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. మండలప్రజలకు, బగ్గం దొరవలస గ్రామప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 ఏడాదిలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ఆయనతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనలో అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు అర్హత సాధించిన నర్సిపురం విద్యార్థులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అభినందించారు. ఎన్‌సిఇఆర్‌టి నిర్వహించే ప్రతిష్టాత్మక రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025 (జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్)కు అర్హత సాధించిన మండలంలోని నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దొడ్డి రిషీంద్రనాయుడు, ఎస్.గుణవర్ధన్‌లను ఎమ్మెల్యే బుధవారం తనకాంత కార్యాలయంలో అభినందించారు. బెంగళూరు విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియం ఆధ్వర్యంలో విజయవాడలో ఇటీవల జరిగిన దక్షిణ భారత సైన్స్ ఫెస్ట్‌లో నర్సిపురం విద్యార్థిల వినూత్న ప్రాజెక్ట్ లిగ్రామ ముస్తాబులి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయస్థాయిలో సత్తా చాటి పార్వతిపురం మన్యం జిల్లాకు కీర్తి ప్రతిష్టలు సాధించిన విద్యార్థులు ఎమ్మెల్యే ని కలిశారు. ఉపాధ్యాయులతో కలిసి వచ్చిన నర్సిపురం హై స్కూల్ విద్యార్థులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .మరిన్ని విజయాలు సాధించి అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మరింత మంచి పేరు తెచ్చి పెట్టాలని సూచించారు. ఎలాంటి అవసరం వచ్చినా, తనను సంప్రదించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు.

ప్రతి హామీ... అమలు

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసి తీరిందని ఎన్టీఆర్ సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. బుధవారం మండలంలోని జమ్మిడివలస పంచాయతీ వీరభద్రపురం గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నేరుగా పింఛన్ సొమ్మును అర్హుల చేతికి అందజేశారు. రాష్ట్రంలో ఒక్కరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ చేపట్టిందని ఇది ఎంతో హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు అన్నిటిని ప్రజలు గమనించాలని రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి పాలనకు మరింత మద్దతు తెలపాలని కోరారు. ఎక్కడా కూడా పింఛన్ల పంపిణీలు అవకతవకలు జరగకుండా, ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు ,వికలాంగులు, వితంతువులు, దీరకాలిక రోగులకు ఇళ్ల వద్దకే వచ్చి అధికార యంత్రం పింఛన్లు అందజేయిస్తున్నారని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణం లో జరుగుతుందని అర్హులు ఎంతో ఆనందంగా సంతోషంగా వారి యొక్క పెన్షన్ సొమ్మును అందుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులతో పాటు కూటమి నేతలు లబ్ధిదారులు ఉన్నారు.

భద్రాచలంలో జ్ఞాన సుకృత యజ్ఞం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : విశ్వశాంతి, లోక కళ్యాణార్థం నూతన సంవత్సరం జనవరి మూడో తేదీ నుంచి భద్రాచలం రాముని పుణ్యక్షేత్రంలో శ్రీరామ నామ జ్ఞాన సుకృత యజ్ఞం తలపెట్టినట్లు పట్టణానికి చెందిన ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురపాక కాళిదాసు శర్మ తెలిపారు. భద్రాచలంలో వారం రోజులు పాటు జరిగే ఈ యజ్ఞం పాటు సప్త సప్తాహిక దీక్షలో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమాలన్నీ శ్రీ విద్యా సర్వమంగళ దేవి పీఠం ఆధ్వర్యంలోనే జరుగుతాయని అన్నారు.

అనారోగ్యంతో సిపిఐ మాజీ గిరిజన ఉద్యమ నేత కామ్రేడ్ కూరంగి ముఖలింగం మృతి

- ఆదివాసీలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఎన్నో భూపోరాటాలు
- 8 సంవత్సరాలు జైలు జీవితం...
- విప్లవ జోహార్లు తెలిపిన సిపిఐ ప్రముఖులు

విశాలాంధ్ర-బెలగాం : సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ) సీనియర్ నాయకులు శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కూరంగి మొఖలింగం(80) అనారోగ్యంతో వారి స్వగృహం గాడిదపాయ్ గ్రామంలో బుధవారం ఉదయం కన్ను మూశారు. పార్టీలో కష్టపడి అనేక పోరాటాల్లో పాల్గొని గిరిజనులను చైతన్యవంతం చేసేందుకు ఎంతో కృషి చేశారని ఆయన సేవలు మరువలేనివని సిపిఐ పార్టీ విజయనగరం జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా నిర్మాణ బాధ్యతలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పి. కామేశ్వరరావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండదండలుంటాయని తెలిపారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్వీఎస్ కుమార్, ఈవి నాయుడు, సింహాద్రి దుర్గారావు, నీలమ్మ, బి. రవికుమార్, సింహాద్రి కిరణ్ కుమార్, సాలాపు అనంతరావు తదితరులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీతంపేట: పార్వతీపురం మన్యం జిల్లా కిల్లాడ పంచాయతీ గాడిదపాయి గ్రామానికి చెందిన కామ్రేడ్ కూరంగి ముఖలింగం బుధవారం అనారోగ్యంతో తమ స్వగృహంలో మృతిచెందారు. కామ్రేడ్ ముఖలింగం ఎంతో చరిత్ర విప్లవ భావాలు కలిగిన వ్యక్తి అని గిరిజన ప్రాంతాలలో భూ పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ పేదలకు అండగా ఉన్న నేపథ్యంలో పోలీసులు ఎన్నో కేసులు పెట్టి 8 సంవత్సరాల పాటు రాజమండ్రి విశాఖపట్నం సెంట్రల్ జైలు జీవితం గడిపిన అనంతరం కూడా పోలీసులు ఎన్నో ఇబ్బందులు కలిగించిన నేపథ్యంలో, అడవి బాట పట్టిన ముఖలింగమును ఆనాటి సిపిఐ నాయకులు దాసరి నాగభూషణ్, గిరి ప్రసాద్ నేతృత్వంలో సిపిఐ పార్టీలో చేర్చి పోలీస్ కేసుల నుండి విముక్తి కలిగించిన నేపథ్యంలో సిపిఐ పార్టీ కోసం ఎంతో కష్టపడి భూ పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ముఖలింగం

సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శిగా, శ్రీకాకుళం జిల్లాలో సేవ లందించారు. అదేవిధంగా 2006వ సంవత్సరంలో సిపిఐ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆనాటి సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న డాక్టర్ కె.నారాయణతో కూరంగి ముఖలింగం కడగండి పంచాయతీ నారాయణగూడ, లోకొత్తవలస గిరిజన గ్రామాల్లో భూ సమస్యలపై కలిసి పోరాటాలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుంది అన్నారు. కుటుంబ నేపథ్యం కూరంగి ముఖలింగంకు ఇద్దరు భార్యలు పెద్ద భార్య సుబ్బమ్మ. గాడిదపాయి గ్రామంలో కామ్రేడ్ ముఖలింగం పార్థివ దేహంను దహన సంస్కారాలు జరిపించారు. "కామ్రేడ్ ముఖలింగంకు సిపిఐ ప్రముఖులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కే.రామకృష్ణ సిపిఐ జాతీయ నాయకులు, జి ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, జల్లి విల్సన్ సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్సీ, జెవి సత్యనారాయణమూర్తి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పి.కామేశ్వరరావు విజయనగరం, పార్వతీపురం నిర్మాణ బాధ్యులు, కే మన్మధరావు పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి, చావర సుందర్లాల్ సిపిఐ నాయకులు, తాపర వెంకటరమణ సిపిఐ శ్రీకాకుళం జిల్లా నాయకులు, సనపల నరసింహులు విశాలాంధ్ర మేనేజర్, కామ్రేడ్ ముఖలింగంకు విప్లవ జోహార్లు తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పార్థివ దేహానికి సీపీఐ నాయకులు నివాళి

సీతంపేట: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కూరంగి

మొఖలింగం 80సం అనారోగ్యంతో గాడిదపాయి గ్రామంలో వారి ఇంటి వద్ద ఈరోజు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా మొఖలింగం పార్థివ దేహానికి సిపిఐ పార్టీ నియోజకవర్గము కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పూలమాల వేయగా పార్టీ సీనియర్ నాయకులు చాపర సుందర్‌లాల్‌తో కలసి పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో వారిలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కూరంగి చక్రపాణి, కురుపాం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, సిపిఐ పార్టీ శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ సభ్యులు లండ వెంకట్రావు, పార్వతీపురం మన్యం జిల్లా యువజన సంఘం కార్యదర్శి కూరంగి గోపి నాయుడు, సీతంపేట మండల కార్యదర్శి కూరంగి జగదీష్,రాజాం సిపిఐ పార్టీ నాయకులు ఉల్లాకుల. నీలకంఠయాదవ్, జిల్లా సమితి సభ్యులు బిడ్డిక బంగారు పార్టీ వివిధ శాఖల కార్యదర్శులు తదితరులు మొఖలింగం పార్దేవ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని వీరభద్రపురం అంటి వలస గ్రామాల్లో ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పరిశీలించారు. బుధవారం ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించి, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి రోడ్డు నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే గ్రామస్తులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్లు వేయించి హామీ నెరవేర్చుకున్నామని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వచ్చే సంక్రాంతికి ముందే ఆర్టిసి బస్సును కూడా నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడించారు. గ్రామాలు చిన్నవైనా, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలని, వారు పార్టీ పట్ల, ఎమ్మెల్యేగా తన పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మరువలేనని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. అనంతరం పులుగుమ్మి రోడ్డు కూడ పరిశీలన చేశారు. అంటి వలస గ్రామంలో కూటమి నాయకులు, గ్రామస్తుల సమక్షంలో కేకు కత్తిరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి 2025లో కూటమి ప్రభుత్వ విజయాలు

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట: సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్, తల్లికి వందనం రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం, స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం,దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం, అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ, దీపం-2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా : ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమాజానికి గురువే తొలిదైవం : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఒక వ్యక్తి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారంటే దాని వెనక అతని తల్లితండ్రులతో పాటు విద్య నేర్పిన గురువు శ్రమ కష్టం ఎంతో ఉంటుందని అటువంటిది సమాజ అభివృద్ధి చెందాలంటే గురువే తొలి దైవమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. దేశంలో విద్య నేర్పించిన గురువులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు,స్థానం ఉందని ఈ స్థానాన్ని ఎవరు కైవసం చేసుకోలేరని స్పష్టం చేశారు. మండలంలోని ఎమ్మార్ నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన యోగి రెడ్డి రామకృష? దంపతులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎనలేనిదని, ఉద్యోగుల జీవితాల్లో పదవీ విరమణ అనేది ఒక భాగమని అన్నారు. పదవీ విరమణ అనంతరం పుట్టిని గ్రామానికి సమాజానికి సేవలందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అన్ని నెలల పదవీ విరమణ కంటే డిసెంబర్ 31 నపదవీ విరమణ చేసిన వారు ప్రత్యేకంగా గుర్తు ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టడంతో పాటు పదవి విరమణ చేసిన వారు కొత్త జీవితంలోకి అడుగు పెడతారని దాన్ని ఆనందమయం చేసుకోవాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఒక్కరోజు ముందే అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-కొమరాడ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నూతన సంవత్సరం సందర్భంగా ఒక్కరోజు ముందే అర్హులైన ప్రతి ఒక్కరు పెన్షన్ పంపిణీ ప్రతినెలా ఒకటో తేదీ ఇవ్వాల్సిన పెన్షన్ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్‌దారులకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు చెప్పాలని ఉద్దేశంతో ఒక్కరోజు ముందే పెన్షన్ పంపిణీ చేశారు మండలంలో పలు పంచాయతీలో గ్రామాల్లో కూటమి నాయకులు చేతులమీదుగా ఉదయం తెల్లవారుజామున 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ గ్రామాల్లో పెన్షన్ పంపిణీ చేశారు ఈ పెన్షన్ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తూర్పు డైరెక్టర్ శేఖర్ పాత్రుడు కురుపాం ఏఎంసి డైరెక్టర్ నీరస శ్రీనివాసరావు గ్రామాల్లో కూటమి నాయకులు పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీ అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్లవారేసే ఇంటికెళ్లి పెన్షన్ వృద్ధులకు వికలాంగులకు కూటమి జరుగుతుందని సాధ్యమని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నాయకులు కార్యకర్తలు అన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలతో స్వర్ణాంధ్ర సాకారం

- ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర-సాలూరు : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, 'సూపర్ సిక్స్' హామీలు రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని శ్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలోని 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొన్న మంత్రి, రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 2025 ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన వివరించారు. గిరిజన శాఖలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను పూర్తి చేసి, పర్మినెంట్ స్థిరీకరణ చేపట్టామని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల కోసం 1,300 కోట్లు, విద్యార్థుల వసతి గృహాల కోసం ?256 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ముఖ్యంగా గిరిజన కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, సాలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా 200 కోట్లు వెచ్చిస్తున్నామని ప్రకటించారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతూనే, కాఫీ తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల గణాంకాలను మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. తల్లికి వందనం 67.27 లక్షల మంది విద్యార్థుల కోసం రూ.10,090 కోట్ల సాయం. మహిళలకు స్త్రీ శక్తీ పథకం క్రింద ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు సాధ్యమయ్యాయి. దీపం-2 పథకం క్రింద ఏడాదికి 3 ఉచిత

గ్యాస్ సిలిండర్ల పథకం కింద 2 కోట్ల సిలిండర్లు పంపిణీ. అన్నదాత సుఖీభవ సుఖీభవ క్రింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ. ఎన్టీఆర్ భరోసా ఏడాదికి 33,000 కోట్ల వ్యయంతో పింఛన్ల పంపిణీ. నిరుద్యోగుల కల సాకారం చేస్తూ మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్రానికి రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల ఉద్యోగాల సృష్టికి బాటలు వేశామన్నారు. ప్రజల విన్నపాల మేరకు రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 26 నుండి 28కి పెంచేందుకు ప్రజామోదం లభించిందని, త్వరలోనే కొత్త జిల్లాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ప్రతి ఇంటికి 'అమరజీవి జలధార' ద్వారా మంచినీటి కనెక్షన్ ఇవ్వడమే లక్ష్యంగా రూ.3,050 కోట్లతో ప్రాజెక్టును వేగవంతం చేశామన్నారు. సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల సహకారంతో 2026లో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతి రావు(చిట్టి), సీనియర్ నాయకులు డబ్బి కృష్ణ, బృందావనం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రైతుల ఇక్కట్లు పట్టించుకోరా

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం

విశాలాంధ్ర-బలిజిపేట : ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగడం లేదని దీంతో మిల్లర్లు తమఇష్టారాజ్యంగా దోచుకుంటున్న అధికారుల పర్యవేక్షణ కొరవడుతుందని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బలిజిపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని దీంతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ట్రక్ సీట్ జనరేట్ చేయడం వాహనాలు జీపిఎస్ తమకు అనుకూలంగా మలుచుకుని అవినీతికి పాల్పడుతున్నారని చిలకలపల్లి సర్పంచ్ అలజంగి సుందర్రావు సభ దృష్టికి తెచ్చారు గతంలో సక్రమంగా వ్యవస్థ నడిచిందని ఈ ఏడాది రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం ఎక్కడకక్కడ కళ్ళల్లో ఉండిపోయాయని మిల్లర్లు రైతులు కష్టాలను వారికి అనుకూలంగా తీసుకొని అదనంగా క్వింటాలకు 5 నుంచి 10 కేజీలు దోచుకుంటున్నారని తెలిపారు. తాసిల్దార్ బాలమురళీకృష? స్పందిస్తూ ధాన్యం సక్రమంగా రైతులనుండి తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని సంక్రాంతి పండగ లోపు రైతులు నుండి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో సేకరించడం జరుగుతుందన్నారు పెద్దింపేట నారాయణపురం ఎంపీటీసీలు రాజమోహన్ సాంబమూర్తిలు మాట్లాడుతూ ఎరువులు కోసం రైతులు అనేక అవస్థలకు గురవుతున్నారని యూరియా దొరకక పంట నష్టం జరుగుతోందని తెలిపారు. ఒక్కొక్క బస్తా ఇస్తే నాలుగైదు ఎకరాలు ఉన్న రైతుకు యూరియా దొరకని

పరిస్థితి ఉందని అధికారుల దృష్టి తెచ్చారు రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వ్యవసాయ అధికారి శివ గణేష్ మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రెండు రోజుల్లో యూరియా మండలానికి వస్తుందని తెలిపారు. భూముల రీసర్వే లో భాగంగా 6 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ బాలమురళీకృష? తెలిపారు అడంగల్ ప్రాప్తికి సర్వేలో భూములను ఆన్లైన్ చేయడం జరుగుతుందని అలాగే కుటుంబ సభ్యులు మరణిస్తే ధ్రువ పత్రాలు ఉంటే వారి వారసులకు మార్పు చేస్తామని కొనుగోలు చేసిన వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించాలన్నారు 2019 అక్టోబర్ లోపు సాదా బైనామాలపై ఇరుగుపొరుగు రైతుల అభిప్రాయాలు సేకరించి ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పలు సమస్యలను సభ్యులు అధికారుల దృష్టి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి అలజంగి రవికుమార్ ఎంపీపీ నాగమణి ఎంపీడీవో వాణిశ్రీ వైస్ ఎంపీపీ సాయిరాం వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు హాజరయ్యారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ 2026 సంవత్సరపు వాల్ క్యాలెండర్ ను, స్టిక్కర్ క్యాలెండర్‌ను బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ, సమగ్ర శిక్ష ఎపిసి తేజేశ్వరరావు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.శివున్నాయుడు, అధ్యక్షులు ఎం. శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి పి. కూర్మినాయుడు, జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ సిబ్బంది, జిల్లా కార్య నిర్వహణ సమితి సభ్యులు ఎస్. మోహన్ రావు, ఎస్. వెంకటరమణ, పార్వతీపురం మండల అధ్యక్షులు బి. రవికుమార్, జిల్లా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు, అధికారులకు, లయన్స్ క్లబ్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర -పార్వతీపురం: జిల్లాలోని ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు నూతనసంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ డాక్టర్ ఆర్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ కలిసిరావాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలసహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసేందుకు తగు చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోఅభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలకు నిరంతరం క ృషి చేస్తున్నట్లు తెలిపారు.

05పార్వతీపురం : జిల్లాలోని ప్రజలకు, అధికారులకు, లయన్స్ క్లబ్ సభ్యులకు నూతనసంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ కలిసి రావాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. లైన్స్ క్లబ్ తరఫున పెద్ద ఎత్తున సేవాకార్యక్రమాలను చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పార్వతీపురం: జిల్లాలోని ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, గిరిజనులకు నూతనసంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ కలిసిరావాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసేందుకు తగు చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెవిన్యూ పరమైన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

పార్వతీపురం/పాలకొండ/సీతమ్మపేట : పార్వతీపురం,పాలకొండ రెవెన్యూ డివిజన్లోని, సీతమ్మపేట ఐటిడిఏ పరిధిలోని ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, రెవెన్యూ ఉద్యోగులకు, గిరిజనులకు నూతనసంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తున్నట్లు పార్వతీపురం పాలకొండ సబ్ కలెక్టర్లు డాక్టర్ ఆర్.వైశాలి స్వప్నిల్ జగన్నాథ్ లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ కలిసిరావాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తగు చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలకు నిరంతరం క ృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభివ ృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోరెండు సబ్ డివిజన్లో రెవిన్యూ పరమైన సమస్యల పరిష్కారంపై కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డిలు ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కారంపై ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

పార్వతీపురం: జిల్లాలోని ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నేడు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని, జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పోలీస్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతయుతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణకు జిల్లా పోలీసుయంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.

పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-బెలగాం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల పట్టణంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ నీటిపారుదల బోర్డు డైరెక్టర్ మజ్జి క్రిష? మోహన్ 4వ వార్డు భారత భవనం వీధి, తూర్పు వీధిలలో ఇంటింటికీ వెళ్లి అందజేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకంక్షలు తెలియజేశారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతు అండదండలు ఎల్లవేళలా అందించాలని కోరారు.

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, నవరకోటపాడు గ్రామంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడి ఇంటికి స్వయంగా వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క పెన్షన్ లబ్ధిదారులు భద్రత, భరోసా, చిరునవ్వులతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టేలా కూటమి ప్రభుత్వం ముందస్తుగా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బిడ్డిక పద్మావతి, తోటపల్లి దేవస్థానం సభ్యులు ఆరిక జానకి, అరకు పార్లమెంట్ కార్యదర్శి తాడంగి రామారావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, ఎంపీటీసీ మండంగి రమణ, నాయకులు తోయక దామోదర్ రావు, సోనైల రామారావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక బకాసురులు... బహిరంగంగానే అధికారిక దోపిడీ...

సబ్ కలెక్టర్ తనిఖీలతో వెలుగులోకి

విశాలాంధ్ర-పాలకొండ/పార్వతీపురం జిల్లాలో నాగావళి నది ప్రధానమైనటువంటి నది ఈ నాగావళి నది నాగావళి నది కొందరు రాజకీయ నాయకులకు ఆర్థిక వనరుగా మారింది అధికారంలో ఉన్నవారికి నాగావళి నది కాసుల వర్షం కురిపిస్తుంది ప్రధానంగా పాలకొండ వీరఘట్టం మండలలో పలు గ్రామాలను ఆనుకుని ఈ నది ప్రవహిస్తూ ఉన్నది నదిలో అపారమైన ఇసుక సంపద ఉండడంతో ఇది రాజకీయ నాయకులకు నోట్ల వర్షం కురిపిస్తూ ఉంది ఇటీవల జిల్లా కలెక్టర్ కు ఈ ప్రాంత అక్రమాలపై ఫిర్యాదులు సైతం అందేయి దీనితో ఎంత దోపిడీ అవుతుందో తెలుస్తుంది ప్రధానంగా అంపిలి గోపాలపురం అన్నవరం చిన్న మంగళాపురం పెద్దమంగళాపురం ఎరకారాయిపురం బొద్దవలస తో పాటు వీరఘట్టం భామిని మండలాలలోనూ ఇసుక దోపిడి యదేచ్చగా సాగుతూ ఉంది నేరుగా భారీ యంత్రాల సాయంతో ఇసుకను తవ్వుతూ భారీ వాహనాలతో తరలిస్తూ ఉన్నారు ఇక్కడ నుంచి విశాఖపట్నం విజయనగరం ప్రాంతాలకు భారీ వాహనాలతో ఇసుక తరలిస్తూ ఉన్నారు రోజుకు లక్షలలో వ్యాపారం సాగుతూ ఉంది అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇది సాగుతుండడంతో అరికట్టవలసిన స్థానిక,ఉన్నత స్థాయి అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప అరికట్టడం లేదు అంపిలి గ్రామంలో ఏకంగా కరకట్లను ధ్వంసం చేసి ఇసుక అక్రమ రవాణాకు వీలుగా రోడ్డును నిర్మించుకున్నారంటే ఎంత బరితెగించారో అర్థం చేసుకోవచ్చు నదిలో గోపాలపురం ఎరకరాయిపురం మంగళాపురం బొద్దవలస గ్రామాలలో ఏకంగా రోడ్లు నిర్మించారు దీంతో నది గమనం మారుతూ ఉంది నదిలో యంత్రాల సహాయంతో విచ్చలవిడిగా త్రవ్వకాలు చేస్తుండడంతో నదీ గర్భే పెద్దపెద్ద గుంతలగా ఏర్పడి ప్రమాదకరంగా మారుతూ ఉంది వేసవిలో నదిని ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలు స్నానాలుకు వెళ్లే సమయంలో పలువురు ఇసుక గుంతలలో చిక్కుకొని మ ృతి చెందిన సంఘటనలు ఉన్నాయి,దీనికి తోడు వర్షాకాలంలో తుఫానులు సమయంలో కరకట్టలు ధ్వంసం చేయడం కారణంగా నది తీర గ్రామాలు నీట మునిగే అవకాశం ఉన్నది పాలకొండ వైజాగ్ వెళ్లే దారిలో సంకిలి గ్రామ సమీపాన పెద్ద వంతెన ఉంది పార్వతీపురం మన్యం జిల్లా విజయనగరం జిల్లాలకు మంచి నీటి రక్షిత పథకాలకు నీరు అందించే ఊట బావులు ఇక్కడే ఉన్నాయి ఈ రెండు జిల్లాల పరిధిలో లక్షలాదిమంది ప్రజలకు రక్షిత నీరు అందాల్సి ఉంది నిబంధనల ప్రకారం తాగునీటి వనరులు వంతెనల వద్ద సమీప గ్రామాల పరిధిలో మూడు కిలోమీటర్ల పరిధిలో ఇసుక త్రవ్వకాలు ఉండకూడదు అనే నిబంధనలు కూడా ఉన్నాయి,అయినా అధికార పార్టీ నాయకులు వారి అండదండలతో ఈ అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతూ ఉన్నది 2019 నుంచి నేటి వరకు ఈ ఇసుక దోపిడీ జరుగుతూనే ఉన్నది గతంలో ఇసుకను మహిళ సంఘాలు ఆధ్వర్యంలో విక్రయించేవారు దీనితో ప్రభుత్వ ఖజానాకు ఎంతో కొంత ఆదాయం సమకూరేది ఈసారి ప్రభుత్వం ఉచిత ఇసక విధానం ప్రవేశపెట్టడంతో ఇది అక్రమహక్కులకు వేదికగా మారింది ఉచిత ఇసక పేరిట ఇసుకను కొల్లగొడుతున్నారు ఇప్పటికే నాగావళి నది గర్భేపాడుఅయ్యింది పలు గ్రామాల ప్రజలు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్న రవాణా మాత్రం ఆగడం లేదు ఇసుక భారీ వాహనాల కారణంగా గ్రామీణ ప్రాంత రోడ్లు కూడా పాడు అయిపోతున్నాయి ఇసుక దందాను పర్యవేక్షిస్తున్న చోటా నాయకులు సైతం కోట్లకు పడగెత్తుతున్నారు అనే విమర్శలు బలంగా ఉన్నాయి,తాజాగా సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్ బుధవారం వేకువ జాము ఐదు గంటలకు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు ఇటీవల కాలంలో ఆయన వరుస దాడులతో ఇసక అక్రమార్కుల కు భయం పుట్టిస్తున్నారు ఆయన భారీ యంత్రాలను వాహనాలను సీజ్ చేయిస్తున్నారు దీనితో ఇసుక అక్రమార్కులపై కేసులు సైతం నమోదు చేస్తున్నారు ఇసుక అక్రమాలు కారణంగా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పాత్రపై పార్టీ పెద్దల వద్ద నివేదికల సైతం ఉన్నట్లు సమాచారం అధికారులు తరచూ దాడులు నిర్వహిస్తుండడంతో ఇసుక అక్రమార్కులు ప్రస్తుతం నాటు బల్లతో అనునిత్యము తరలిస్తూ ఓ ప్రదేశంలో కుప్పలు కుప్పలుగా దంపింగ్ చేస్తున్నారు అక్కడ నుంచి వాహనాలతో తరలిస్తూ ఉన్నారు, పట్ట పగలు సైతం ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తూ ఉన్నారు,ఈ దందా పైన ఉన్నత స్థాయి అధికారులు ద ృష్టి సారించాల్సి ఉంది ఇలానే సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటే పూర్తిస్థాయిలో నదులు పరిరక్షణతో పాటు నది తీర గ్రామాల ప్రజలను కాపాడే వారు అవుతారని,వీటితోపాటు రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించి ఊటబావులను సైతం రక్షించేవారు అవుతారని ప్రజలందరూ భావిస్తున్నారు పదవులలో ఉన్న నాయకులు మాత్రం సబ్ కలెక్టర్ తీసుకుంటున్న చర్యలపై అసంత ృప్తితో ఉండడంతో కాక బదిలీ చేసే ప్రయత్నాల్లో కూడా పైరవీలు చేస్తున్నట్లు సమాచారం.

పిఆర్‌టియు క్యాలెండరును ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం 2026 క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ బ్రహ్మాజీ,జిల్లా బాద్యులు వాలేటి తవిటి నాయుడు, కె విజయ్, అమరాపు సూర్యానారాయణ టి.తాతబాబు, గంట శశికుమార్ జక్కు రామినాయుడు, గుల్లరామినాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబు ఇంకా విస్తరించాలి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆలోచనతో పురుడు పోసుకుని నూతనంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమం రాష్ట్రానికే కాకుండా దేశానికి తలమానికమని ఆ కార్యక్రమం మరింత విస్తరణ జరగాలని ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె నాగేశ్వరరావు అన్నారు కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ ముస్తాబుతో పాటు ఆ గ్రామ పరిధిలో ఉన్న రోడ్డు ముస్తాబు చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు బుధవారం ఆయన గవరమ్మ పేట పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ ఆర్ సత్యం నాయుడు పంచాయతీ కార్యదర్శి మోహన్ తో ఆయన మాట్లాడారు ఎరుకలపేట గవరముపేట గ్రామాల మధ్య పార్వతీపురం గుణుపూర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేయించారు సుమారు గంటన్నర పాటు ఆయన కూడా పార పట్టుకొని శ్రమదానం చేశారు వ్యక్తిగత పరిశుభ్రతకు ముస్తాబు కార్యక్రమం ఎలాగో పరిసరాల పరిశుభ్రత గ్రామాల పరిశుభ్రత గ్రామం ముస్తాబు అవుతుందన్నారు. ఇందులో భాగంగానే రోడ్డు ముస్తాబు కార్యక్రమాన్ని చెప్పడం జరిగిందని అన్నారు.

భూ రీసర్వే పగడ్బందీగా జరగాలి : తహసిల్దార్ అప్పారావు

విశాలాంధ్ర -జియ్యమ్మవలస : మండలంలో శుక్రవారం నుండి జరిగే భూ రి సర్వే పకడ్బందీగా జరగాలని మండల తహసీల్దార్ ఎన్ అప్పారావు రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా బుధవారం ఆయన పెదబుడ్డిడి గ్రామంలో భూ రీ సర్వే సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులతో ఆయన మాట్లాడుతూ పెదబుడ్డిడి రెవిన్యూ గ్రామం పరిధిలో మొత్తం 1500 ఎకరాలు భూమి ఉన్నాయని వీటిలో రీ సర్వే జరిగినప్పుడు రైతులు కచ్చితంగా సర్వే సిబ్బందికి సహకరించాలని అన్నారు. అలాగే ఎక్కడా ఎటువంటి తప్పిదాలు గతంలో జరిగివున్న సర్వే సిబ్బందికి రైతులు వెంటనే తెలియచేసి దరఖాస్తు రూపంలో అందజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎస్.రమణమూర్తి డిప్యూటీ తహసిల్దార్ కె. శివయ్య గ్రామ సర్వేయర్ సునీల్ గుప్తా వీఆర్వో పువ్వల శ్రీనివాసరావు గ్రామ ఉపసర్పంచ్ రేవల్ల తిరుపతి రావు ఎంపీటీసీ మాజీ సభ్యులు సీమల బాబు భువన మోహనరావు మాజీ సర్పంచ్ రేవల్ల సీతారాం నాయుడు రేవల్ల రామమూర్తి నాయుడు, రౌతు శశిభూషణరావు గురాణ శ్రీరామ మూర్తి నాయుడు రేవల్ల నారాయణ రావు రావాల గోవిందరావు వావిలపల్లి వరహాల నాయుడు వీఆర్ఏలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

అధికారులు సంతోషంగా పనిచేస్తేనే జిల్లాను సంతోషంగా ఉంచగలం

- గ్రామాల్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ప్రత్యేక అధికారులకు పిలుపు
- దుర్వ్యసనాలపై పోరాటం - మంచి అలవాట్లపై అవగాహన
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : అధికారులు తమ విధులను సంతోషంగా నిర్వర్తించినప్పుడే జిల్లాను సంతోషంగా ఉంచగలమని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. గ్రామస్థాయి వ్యవస్థపై ప్రజలకు అపారమైన నమ్మకం అని బుధవారం ఏర్పాటు చేసిన గుడ్ గవర్నన్సీస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల అభివ ృద్ధి అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రత్యేక అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం మరియు కలెక్టర్ తరపున గ్రామాల్లో ప్రతినిధులుగా ఉన్న ప్రత్యేక అధికారులు, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సచివాలయ వ్యవస్థపై ప్రజలకు అపారమైన నమ్మకంఅన్నారు. గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజలు ముందుగా సచివాలయం వద్దకు వెళ్తున్నారని, ఇది ప్రభుత్వం, సచివాలయ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యను పరిష్కరించి వారి ముఖాల్లో చిరునవ్వు నింపగల ప్రతిభ మీలో ఉంది. అటువంటి మీరు ఎప్పుడూ ఉత్సాహంగా ఉండడం అవసరం. ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ, వచ్చే నూతన సంవత్సరంలో ప్రజల్లో చిరునవ్వు నింపడమే లక్ష్యంగా మీరు మీ కేటాయించిన గ్రామాల్లోనే ప్రజల మధ్య వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ?సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక ?గ్రామాల్లో తలెత్తే సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అనుసరించాల్సిన విధానాన్ని ఆయన వివరించారు. గ్రామ ప్రత్యేక అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో, గ్రామ పెద్దల సహకారంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఒకవేళ గ్రామ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే వెంటనే తహసీల్దార్ లేదా ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లాలి. అక్కడ కూడా వీలుపడని పక్షంలో జిల్లా స్థాయి అధికారులకు పంపించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. గ్రామంలోని ప్రతి చెరువును పారదర్శకంగా వేలం వేయడం ద్వారా పంచాయతీకి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే చెరువులను పరిశుభ్రంగా ఉంచి, అందంగా తీర్చిదిద్దాలి. ప్రతి పల్లెలో 'ముస్తాబు' కార్యక్రమం ద్వారా పరిశుభ్రత వెల్లివిరియాలని, ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందే మార్గాలు మరియు ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలపై అవగాహన కల్పించాలి. సామాజిక బాధ్యతగా మంచి అలవాట్లు, దుర్వ్యసనాల కారణంగా కలిగే నష్టాలపై గ్రామాల్లో విస్త ృత అవగాహన కల్పించాలని, యువత, ప్రజలు మంచి అలవాట్ల వైపు మళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి చేతిలో గ్రామ స్థాయిలో వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ సిబ్బంది సుమారు 40 మంది ఉంటారని వారి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అలా చేయడానికి ముందుగా ప్రణాళికలు సిద్ధం చేయనుకోవాలన్నారు. పోటీ తత్వాన్ని పెంచాలని గ్రామాల్లో ఒకరిని చూసి మరొకరు నేర్చుకునేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. వేరే వారి ఇల్లు లేదా తోట బాగుందని మనం మెచ్చుకుంటే, పక్కవారు కూడా తమ పరిసరాలను అందంగా ఉంచుకోవడానికి పోటీ పడతారు" అని ఆయన పేర్కొన్నారు.

అందానికి పేదరికం అడ్డుకాదు : పేదరికంలో ఉన్నప్పటికీ, ఇంటి ముందు పూల మొక్కలు పెంచి పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చుకోవచ్చని, దీనికి పెద్దగా ఖర్చు అవసరం లేదని, అడవిలోని పాఠశాలలే బాగున్నప్పుడు, పల్లెల్లోని పాఠశాలలు ఎందుకు బాగుండకూడదన్నారు. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, వీధుల్లో తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలోని వ్యక్తులను పేరుతో పిలిచేంత సాన్నిహిత్యాన్ని పెంచుకోవాలని, ప్రజలకు అధికారులపై నమ్మకం కలిగినప్పుడే పాలన విజయవంతమవుతుందని తెలిపారు.

చిన్న మార్పుతోనే శ్రీకారం : ప్లాస్టిక్ నియంత్రణ, మొక్కలు నాటడం వంటి చిన్న పనులతో సామాజిక బాధ్యతను మొదలుపెట్టాలని, ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించుకుంటూ వెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ?అధికారులు అంకితభావంతో పనిచేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, డ్వామా, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారులు రామచంద్రరావు, సుధారాణి, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్.మన్మథ రావు, ఉద్యానవన శాఖ అధికారి కెఎస్ఎన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ, సీతంపేట ఏపీఓ చిన్నబాబు, పంచాయతీ అధికారి కొండలరావు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయశాంతి, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

విశాలాంధ్ర-బలిజిపేట : 2026 నూతన సంవత్సరంలో విద్యారంగ అభివ ృద్ధికి మరింతగా కృషి చేద్దామని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో సీఆర్పీలు, ఆఫీసు సిబ్బంది, ఐఈఆర్పీలు నూతన సంవత్సరం సందర్భంగా ఎంఈఓ-1 & 2లకు ముందస్తు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 సామల మాట్లాడుతూ 2025 సంవత్సరంలో బలిజిపేట మండలం విద్యాశాఖకు సంబంధించిన అన్ని అంశాల్లో ముందు వరుసలో ఉందన్నారు. ముఖ్యంగా స్టూడెంట్ అసెంబ్లీకి పార్వతీపురం నియోజకవర్గం నుండి,బలిజిపేట కేజీబీవీ విద్యార్థిని ఎంపిక కావడం, అదేవిధంగా ఇటీవల జరిగిన ఆంగ్ల భాషా స్పెల్ బి పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు బలిజిపేట మండలం నుండి విద్యార్థులు సెలక్ట్ కావడం హర్షనీయమన్నారు. వీటన్నిటికీ తమ వంతు క ృషి చేస్తున్న సీఆర్పీలు, ఆఫీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ 2 కే శ్రీనివాసరావు, ఆఫీస్ సిబ్బంది భద్ర, శారద,సీఆర్పీలు మధు, సుభాషిణి, వైకుంఠ రావు, సాంబశివరావు, ఐఈఆర్పి రమణమ్మ, ఆఫీసు అసిస్టెంట్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : దేశంలో విద్య నేర్పించిన గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఎమ్మార్ నగరం పాఠశాల గణిత ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన యోగిరెడ్డి రామకృష్ణ దంపతులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎనలేనిదని, ఉద్యోగుల జీవితాల్లో పదవీ విరమణ అనేది ఒక భాగమని అన్నారు. పదవీ విరమణ చేశాక పుట్టిన గ్రామానికి సమాజానికి సేవలందించేందుకు క ృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అన్ని నెలల పదవీ విరమణ కంటే డిసెంబర్ 31న పదవీ విరమణ చేసిన వారు ప్రత్యేకంగా గుర్తుంటారని, కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టడంతో పాటు పదవీ విరమణ చేసిన వారు కొత్త జీవితంలోకి అడుగు పెడతారని దాన్ని ఆనందమయం చేసుకోవాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్య భవిష్యత్తే ధ్యేయంగా డిఈఐసి సేవలు

ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్

విశాలాంధ్ర -పార్వతీపురం : చిన్నారులకు ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించినప్పుడే భవిష్యత్ బలంగా ఉంటుందని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో గల బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి అక్కడ సేవలపై సిబ్బందితో సమీక్షించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు డిఈఐసి లో చిన్నారులకు అందజేసిన సేవల వివరాలు, నివేదికలు, నిర్వహణ ప్రక్రియ, పురోగతి, ఇంకా మెరుగు పర్చుకోవాల్సిన అంశాలపై విశ్లేషించారు. సిబ్బంది వారీగా వారు నిర్వర్తిస్తున్న వైద్య సేవలు, ఎర్లీ ఇంటర్వెన్షన్, థెరపీలు, వైద్య పరీక్షలు, నిర్వహణ ప్రక్రియపై తెలుసుకొని బాలల ఆరోగ్యం మెరుగు, పర్యవేక్షణపై ఎక్కువగా ద ృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ 4డిలు అయినటువంటి పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదలలో జాప్యం, శారీరక మానసిక వైకల్యంతో ఉన్నవారికి డిఈఐసి కేంద్రంలో లో చికిత్స, పర్యవేక్షణ అందించడం జరుగుతుందన్నారు. 4డి లు గుర్తించే లక్ష్యంగా అంగన్వాడీ, పాఠశాల పిల్లలకు ఆర్.బి.ఎస్.కె హెల్త్ స్క్రీనింగ్ వైద్యారోగ్యశాఖ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరానికి ఇప్పటివరకు కేంద్రంలో ప్రతీ రోజూ ఓపి ద్వారా 3,209 మంది పిల్లలకు తనిఖీలు, పర్యవేక్షణ నిర్వహించడం జరిగిందనీ, పెదవి చీలిక, వంకర పాదాలు, గుండె (సిహెచ్.డి), కంటి సంబంధిత సమస్యలతో గుర్తించన 34 మందికి అనుసంధాన ఆసుపత్రుల ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు చేపట్టడం జరిగిందన్నారు. 4డి లతో ఉన్న వారిని త్వరగా గుర్తించి డిఈఐసి కేంద్రంలో తగు చికిత్స, పర్యవేక్షణతో పిల్లలకు ఆరోగ్యకర భవిష్యత్ తో అందజేయడంతో పాటు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్. భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు డా. సౌజన్య, సైకాలజిస్ట్ కృష?వేణి, ఆప్తోమెటిస్ట్ స్వాతి, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ స్రవంతి, ల్యాబ్ టెక్నీషియన్ రేవతి, స్టాఫ్ లక్ష్మీ, మంగ, ఆర్.కె.ఎస్.కె కౌన్సిలర్ భారతి, సోషల్ వర్కర్ మంగ తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ ద్వారా 1000మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

పిఎసిఎస్ చైర్మన్ డొల్లు కిషోర్‌కుమార్

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం పిఎసిఎస్ పరిధిలో కురుపాం పిఎసిఎస్ చైర్మన్ డొల్లు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో. యూరియా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో 50 టన్నులు యూరియా రైతులకు పంపిణీ చేశామని . అలాగే ఈ సీజన్లో పిఎసిఎస్ ద్వారా ఇంతవరకు. 1000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ఇంకా చాలా వరకు కొనుగోలు చేయవలసి ఉంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొలిశెట్టి కొండయ్య పిఎసిఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది